# వాయిదా వేసే గుణంతో విజయం కూడా వాయిదా పడుతుంది !

మనలో అందరికీ ఎంతో కొంత వాయిదా వేసే గుణం సహజంగానే ఉంటుంది. అనవసరమైన విషయాల్లో కాలయాపన చేస్తూ, మన అసలైన పనులను లేదా లక్ష్యాలను వాయిదా వేస్తూ ఉండడం సాధారణంగా జరుగుతుంది. టివీ చూసన్తానే, స్మార్ట్ ఫోన్లో తలదూర్చుతూనో, మిత్రులతో పిచ్చాపాటి మాట్లాడుతూనో, అతి నిద్ర పోతూనో మనం చదువులను, చేయవలసిన పనులను లేదా అందుకోవలసిన గమ్యాలను కొన్ని నిమిషాలు, గంటలు, రోజులు, లేదా నెలలు వాయిదా వేస్తూ ఉంటాం. ఇలా "తరువాత చేద్దాం లే" అనే ఆలోచన ఒక దురలవాటుగా మారిపోతుంది. ఇది దీర్ఘకాలిక దురలవాటుగా మారితే మనం చేరుకోవాల్సి గమ్యాలను దూరం అవుతూ వైఫల్యాలను బహుమతిగా తీసుకోవలసి వస్తుందని మరిచిపోతాం. మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భాద్యతలను, చదువులను, నిర్ణయాలను పక్కన పెట్టి అనవసర, ప్రాధాన్యం లేని లేదా తక్కువ ప్రాధాన్య పనుల్లో కాలయాపన చేయడాన్ని "వాయిదా వేసే తత్వం"గా పిలుస్తాం. వాయిదా వేసే దుర్గుణం పెరిగితే వ్యక్తి ఎదుగుదల ఆగిపోవడం, జీవితం నిస్సారం కావడం సహజంగా జురుగుట చూస్తున్నాం. దాదాపు 70 శాతం మంది యువతకు ఈ వాయిదా రోగం ఉందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.

## వాయిదా వేసే దుర్గుణ దుష్ఫలితాలు:

వాయిదా వేసే దుర్గుణాలతో జీవితంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడడం, జీవితంలో అపజయాలు మూటకట్టుకోవడం జురుగుతుంది. ఈ దురలవాటు వల్ల మన భవిష్యత్తు, ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు, ఉత్పాదకత లాంటివి దెబ్బతింటాయి. సరియైన సమయానికి సరైన పనులు చేయకపోవడంతో గడువు దగ్గరవుతున్న కొద్దీ మానసిక ఒత్తిడి పెరుగుతూ ప్రతికూల భావోద్వేగాలకు, శారీరక అనారోగ్యాలకు లోనవడం జరుగుతుంది. ఈ దురలవాటు వల్ల అందివచ్చిన అవకాశాలు చేజారడం, లక్ష్యాలకు దూరం కావడం వంటివి జరుగుతాయి. చివరి నిమిషంలో పనులకు ఉపక్రమించడంతో పనిలో నాణ్యత లోపిస్తుంది. వాయిదా వేసే గుణం కలిగిన ప్రబుద్ధులకు సమాజంలో చెడ్డ పేరు, మానవ సంబంధాలు సన్నగిల్లడం, అందరి అంగీకారం లేకపోవడం, ఆందోళన పెరగడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలం వాయిదాలు కొనసాగితే శారీరక పటిష్టత, నిద్ర, వ్యక్తిగత శ్రద్ధ, పనిలో ఏకాగ్రతలు సడలిపోతాయి.

## వాయిదా వేయడానికి కారణాలు – తీసుకోవలసిన జాగ్రత్తలు:

వాయిదా వేయడం అనే దురలవాటుకు కారణాలుగా స్వయం ప్రేరణ కొరవడడం, వైఫల్యం అవుతామనే భయం, సమయపాలనతో నియంత్రణ కొరవడడం, తాత్కాలిక సుఖాలకు లొంగి పోవడం, పొరపాటు జరుగుతుందేమో అనే అనవసరమైన ఆందోళనలు లాంటివి గుర్తించబడ్డాయి. వాయిదా వేసే తత్వం నుంచి బయట పడడానికి మనం చేయవలసిన పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించుకోవడం, సరైన సాధ్యమైన లక్ష్యాలను మాత్రమే నిర్ణయించుకోవడం, చేయవలసిన పనులను ప్రాధాన్యతాక్రమంలో పెట్టుకోవడం, ప్రతి పనికి అవసరమైన సమయం మాత్రమే కేటాయించుకోవడం, ఏకాగ్రత సడలకుండా చూసుకోవడం, నీకు నువ్వే జవాబుదారీతనాన్ని ప్రదర్శించడం, సకాలంలో పూర్తి చేసిన పనుల నుంచి మానసిక సంతృప్తిని పొందడం లాంటివి కొనసాగించాలి.

వాయిదా వేసే గుణం అందరికీ ఉన్నప్పటికీ కొందరు ఆ గుణాన్ని తగ్గించుకుంటూ, తమను తాము హెచ్చరికలు చేసుకుంటూ, లక్ష్యాలను సకాలం అందుకుంటూ, వ్యక్తిగత ఎదుగుదల సాధించికుంటూ, తక్కవ సమయంలో ఎక్కువ పనులను చేసుకుంటూ, మానసిక ఆరోగ్యంతో ముందడుగు వేస్తూ, జీవితంలో ఎదురయ్యే జయాపజయాలను సమానంగా తీసుకుంటూ, అపజయాలను విజయవంతంగా అధిగమిస్తూ సమాజ మార్గనిర్దేశనం చేసే స్థాయికి ఎదుగుతూ, జీవితాన్ని ఆసాంతం ఆస్వాదించడం అలవాటు చేసుకుంటారు. నేటి నుంచే వాయిదా వేసే ఆలోచనలకు స్వస్తిపలికి, ఏ సమయంలో ఏ పని పూర్తి చేయాలో తెలుసుకొని మసలుకుందాం, మనదైన ఒకే జీవితాన్ని ఒడుపుగా, అమృతమయంగా ఆసాంతం ఆస్వాదిద్దాం.



–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అమృత ఘడియల స్నానాల తర్వాత రాత్రిపూట స్వచ్ఛత డ్రైవ్ నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:మహాకుంభమేళా 2025లో మాఘ పూర్ణిమ అమృత ఘడియల స్నానాల తర్వాత ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికుల బృందం స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టింది. ఘాట్లు, ఉత్సవాలు జరిగే ప్రదేశాలను రాత్రికి రాత్రే పూర్వం ఉన్న స్థితికి తీసుకొచ్చారు. బుధవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో 2 కోట్ల మందికి పైగా భక్తులు పుష్పగుచ్ఛాలు, బట్టలు, ప్రసాదం, ఇతర ఘన వ్యర్థాలను వదిలి పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులు వెనుదిరగటం మొదలు పెట్టిన వెంటనే అధికార యంత్రాంగం పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించింది. మరుసటి రోజు ఉదయానికి పవిత్ర నదీ తీరాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చూసుకుంది.

సమగ్ర పరిశుభ్రతకు ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమం, మురుగునీటి నిర్వహణ(సెస్‌పూల్ ఆపరేషన్) కార్యక్రమం

ఘాట్లు, ఉత్సవాలు జరిగే ప్రాంతాల నుంచి ఘన వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య వాహనాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలోని అన్ని ప్రజా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూసుకునేందుకు మురుగునీటి నిర్వహణ(సెస్‌పూల్ ఆపరేషన్) కార్యక్రమాన్ని చేపట్టారు. కుంభమేళాలో పరిశుభ్రత విషయంలో ఇంచార్జ్ అధికారి మాట్లాడుతూ పరిశుభ్రత కార్యక్రమాలు ఘాట్లకు మాత్రమే పరిమితం కాకుండా ఉత్సవాలు జరిగే అన్ని ప్రధాన రహదారులకు కూడా విస్తరించాయని.. వాటిని పూర్తిగా శుభ్రం చేసి, మంచిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టిప్పర్ ట్రక్కులు, కాంపాక్టర్లను ఉపయోగించి చెత్త డబ్బాలు, లైనర్ బ్యాగులను ఖాళీ చేసి కుంభమేళా ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా, చక్కగా ఉండేలా చేశారు.

భక్తులు, స్థానికుల కృతజ్ఞతలు

అధికార యంత్రాంగం వేగంగా, సమర్థవంతంగా చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమం పట్ల భక్తులు, స్థానికులు అభినందలు తెలిపారు. మహా కుంభమేళా 2025ను ఒక వ్యవస్థీకృత, మచ్చ లేని కార్యక్రమంగా మార్చడంలో తీసుకోవాల్సిన ఎటువంటి చర్యను వదిలిపెట్టడం లేదని అధికారుల నిబద్ధత రుజువు చేసిందని పేర్కొంటూ పలువురు ప్రశంసించారు.

# జమ్మూలో ఫిబ్రవరి 15న ఉపరాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:ఉపరాష్ట్రపతి శ్రీ జగ్‌దీప్ ధన్‌ఖడ్ 2025 ఫిబ్రవరి 15న జమ్మూ, కాశ్మీర్‌లోని జమ్మూను సందర్శించనున్నారు.

ఆయన ఒక రోజు పర్యటనలో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి విశ్వవిద్యాలయం (ఎస్ఎంవీడీయూ) 10వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ఆ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. స్నాతకోత్సవాన్ని ఎస్ఎంవీడీయూ కేంపస్‌లోని మాత?క ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు.

ఉపరాష్ట్రపతి మాతా వైష్ణో దేవి ఆలయాన్నీ, భైరోన్ జీ ఆలయాన్నీ సందర్శించనున్నారు.

# ప్రధానమంత్రితో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డీఓజీఈ) అధిపతి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డీఓజీఈ) అధిపతి, టెస్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) శ్రీ ఎలాన్ మస్క్ ఈ రోజు సమావేశమయ్యారు.

నవకల్పన, అంతరిక్ష అన్వేషణ, కృత్రిమ మేధ, నిరంతర అభివృద్ధి.. ఈ అంశాల్లో భారత్ సంస్థలు, అమెరికా సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం గురించి శ్రీ మస్క్, ప్రధానీ చర్చించారు. కొత్తగా తెర మీదకు వస్తున్న టెక్నాలజీలు, ఔత్సాహిక పారిశ్రామికత్వం, సుపరిపాలన.. రంగాల్లోనూ ద్వైపాక్షిక సహకారాన్ని ఇప్పటికన్నా విస్తృతపర్చుకోవడానికి ఉన్న అవకాశాలపైనా వారు చర్చించారు.

శ్రీ మస్క్ కుటుంబ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పరీక్షా పే చర్చ 2025 మొదటి ధారావాహికలో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:ఫిబ్రవరి 10, 2025న ప్రసారమైన పరీక్షా పే చర్చ (పీపీసీ) ఎనిమిదో సంచిక మొదటి ధారావాహికలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. ఢిల్లీలోని సుందర్ నర్సరీలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై దేశం నలుమూలలకు చెందిన విద్యార్థులతో ప్రధానమంత్రి లోతుగా చర్చించారు. పోషకాహారం-ఆరోగ్యం, ఒత్తిడిని అధిగమించడం, తమతో తామే పోటీపడటం, నాయకత్వం, పుస్తకాలకు అతీతంగా సంపూర్ణ వికాసం, సానుకూలతలను తెలుసుకోవడం తదితర అంశాలపై 36 మంది విద్యార్థులు ప్రధానమంత్రి నుంచి విలువైన పాఠాలు నేర్చుకున్నారు. విద్యాపరమైన సవాళ్లను ఆత్మవిశ్వాసంతో, ఎదగాలనే మనస్తత్వంతో ఎదుర్కొనేందుకు విలువైన సూచనలు, ఆచరణాత్మక వ్యూహాలను ఈ పరస్పర చర్చా కార్యక్రమంలో విద్యార్థులు తెలుసుకున్నారు.

ఈ రోజు ప్రసారమైన మూడో ధారావాహికలో టెక్నికల్ గురూజీగా పేరు పొందిన గౌరవ్ చౌధరి, ఎడెల్‌వైజ్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో రాధికా గుప్త - కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్‌ను విద్యార్థులకు పరిచయం చేశారు. చాట్ జీపీటీ, ఏఐ ఇమేజ్-జనరేషన్ టూల్స్‌కి సంబంధించిన అప్లికేషన్లను ప్రయోగాత్మకంగా వివరించారు. సాంకేతికతను చదువు నుంచి దృష్టి మరల్చే సాధనంగా కాకుండా వారి సామర్థ్యాన్ని పెంపొందించేదిగా సమర్థంగా ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు తెలియజెప్పారు. సాంకేతికతను, విద్యను ఏకీకృతం చేస్తున్న స్మార్ట్ స్టడీ యాప్‌లు, డిజిటల్ నోట్స్, ఆన్లైన్ లెర్నింగ్ వేదికలు విద్యార్థులకు ఎలా సాయం చేస్తున్నాయో వివరించారు. ఏఐపై పూర్తిగా ఆధారపడకుండా దాన్ని సాధనంగా ఉపయోగించుకోవాలని, టెక్నాలజీకి అతీతంగా వాస్తవిక అనుభవాలను స్వీకరించాలని సూచించారు.

ఏఐ, డేటా సైన్స్, కోడింగ్‌లకు పెరుగుతున్న ప్రాధాన్యతను రాధికా గుప్త వివరించారు. పెరుగుతున్న సాంకేతికత విస్తృతిని వివరిస్తూ విద్యార్థులు దాన్ని అర్థం చేసుకొని సరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు. ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ నేర్చుకొనే విధానాన్ని మరింత ఆకట్టుకొనేలా చేయడానికి తరగతి గదిలో ఏఐను ఎలా ఉపయోగించుకోవచ్చో వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక సాధనంగా ఉపయోగించాల్సిన అవసరాన్ని కూడా ఆమె ప్రముఖంగా వివరించారు. దాని నియంత్రణలోకి వెళ్లకుండా, తమకు ఉపయోగపడేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

దోహా, ఖతార్, కువైట్ దేశాలకు చెందిన విద్యార్థులు సైతం ఏఐ అప్లికేషన్లు, వాటి ప్రభావం గురించి ప్రశ్నలు అడిగారు. ప్రాంప్ట్ ఇంజనీరింగ్ చిట్కాలను ఏఐ ఆధారిత డంబ్ షరాడ్స్ ఆట ద్వారా అతిథులు... విద్యార్థులకు వివరించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటాన్ని కృత్రిమ మేధ సాయంతో రూపొందించారు.

పరీక్షా పే చర్చ లాంటి కార్యక్రమానికి రూపకల్పన చేసి, తమ వృద్ధికి సాంకేతితను ఉపయోగించుకొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. సాంకేతికతను సమర్థంగా వినియోగించుకొనేందుకు విలువైన సూచనలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకం గురించి కూడా వారు చర్చించారు.

'మీ నిర్ణయాలు మీరే తీసుకోండి', 'సరిపడినంత నిద్ర' వంటి పాఠాలతో సహా ఈ కార్యక్రమం నుంచి తాము నేర్చుకున్న విషయాలను విద్యార్థులు ధారావాహిక చివరిలో పంచుకున్నారు.

పీపీసీ ఎనిమిదో సంచిక కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ ఏడాది 5 కోట్ల మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం జన చైతన్యం కలిగించేదిగా తన హోదాను మరింత పెంచుకుంది. ప్రధానమంత్రితో రూపొందించిన మొదటి ఎపిసోడ్‌లో పాల్గొనేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 36 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిని రాష్ట్ర/యుటీ బోర్డుల ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయ, సైనిక్ పాఠశాల, ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, సీబీఎస్ఈ, నవోదయ విద్యాలయుల నుంచి ఎంపిక చేశారు. పరీక్షా పే చర్చ 2025లో మురో అయిదు ధారావాహికలు ప్రసారమవుతాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు జీవితం, అభ్యాసన గురించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారు. ప్రతి ఎపిసోడ్ ఒక ముఖ్యమైన అంశాన్ని తెలియజేస్తుంది.

ఫిబ్రవరి 12, 2025న ప్రసారమైన పరీక్షా పే చర్చ ఎనిమిదవ సంచిక రెండో ధారావాహికలో ప్రముఖ నటి దీపికి పదుకోణ్ 60 మంది విద్యార్థులతో సంభాషించారు. తన సొంత అనుభవాల ద్వారా తెలుసుకున్న మానసిక ఆరోగ్య సమస్యలను అధిగమించడం ద్వారా సాధికారత ఎలా పొందవచ్చునే విలువైన పాఠాలను తెలియజేశారు.

# పంటపొలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు..



ఆదిలాబాద్, ఫిబ్రవరి 14: రైతు బంధువు, మాజీ సీఎం కేసీఆర్‌కు పంట పొలాల్లో పుష్పాభిషేకం చేస్తూ ముఖరా(కె)గ్రామస్తులు శుక్రవారం ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

పల్లెల్లో సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ సారే రావాలి, మళ్లీ కారే కావాలని పంట పొలాల్లో కేసీఆర్ ఫొటోకి పుష్పాభిషేకం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు. రైతు రాజు కావాలంటే తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి రంగంలో అభివృద్ధి జరిగిందని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ప్లకార్డులను ప్రదర్శిస్తూ బాజా భజంత్రీలు, డప్పులు వాయిస్తూ పంట పొలాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, తిరుపతి, ప్రహ్లాద్, దత్త, శ్రీరామ్, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు

**–హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణం**

**–తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు.

హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు.

ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వం కుట్ర పూరితంగా కులగణన సర్వే చేసింది : తలసాని

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రభుత్వం కుట్ర పూరితంగా కులగణన సర్వే చేసిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ మండిపడ్డారు. హైదరాబాద్ సహా గ్రామాల్లో కూడా సర్వే సరిగ్గా జరగలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మార్పు ప్రచారంపై తలసాని తీవ్రంగా స్పందించారు. ఈ సందరర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే పార్టీ మారిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అన్నారు.

ప్రస్తుతం బిఆర్ఎస్ చాలా హుషారుగా ఉందని యాదవ్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్

**–మండలిపై పట్టుసాధిద్దాం**

**–ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేనాని రెడీ**

**–పార్లమెంట్ వారీగా సమన్వయం**

**–కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం**

**–సమన్వయ కర్తలను నియమించిన పవన్ కల్యాణ్**

**–ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశం**

అమరావతి, ఫిబ్రవరి 14:ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే కూటమి పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి.. సీఎం చంద్రబాబు మంత్రులకు, నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.. ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి జనసేన తరపున పార్లమెంట్ నియోజక వర్గాలవారీగా పవన్ కళ్యాణ్ సమన్వయకర్తలను నియమించారు. ఆయా పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో కూటమి నేతలతో సమన్వయం చేసుకొంటూ, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం అభ్యర్థుల విజయానికి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు.

# సమీక్షలు తప్ప హామీల అమలు కనిపించడం లేదు

**– ఎమ్మెల్సీ బొత్ససత్యనారాయణ**

అమరావతి ఫీవబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : సమీక్షలు తప్ప హామీల అమలు కనిపించడం లేదని వైసిపి ఎమ్మెల్సీ బొత్ససత్యనారాయణ తెలిపారు. ప్రచార ఆర్భాటంతప్ప? ఏమీ లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా బొత్స మీడియాతో మాట్లాడారు.

ఎపిలో హామీలు అమలు కావడం లేదని విమర్శలుగుప్పించారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటాయని, దీంతో పాటు కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయని బాధను వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లేదని తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీలపై శాసన మండలిలో నిలదీస్తామని బొత్స సత్యనారాయణ ఎపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హంద్రీ నీవా సుజల స్రవంతి కెనాల్ లో బాలుడు గల్లంతు





అమరావతి, ఫిబ్రవరి 14:మండల పరిధిలోని పందికొన గ్రామంలో శుక్రవారం ఉదయం హెచ్ ఎన్ ఎస్ ఎస్ (ఊంఔఆఖీఎ ఔఇఇఎం రాజఏంఒం రాఖీంఎంఔఊఎ ఎఖీఖీఎఉయమోఔ ఖఖీూఏఇఉ ) కాలువలో ప్రమాదవశాత్తు కాలుజారి విద్యార్థి తులసి గౌడ్ గల్లంతు అయ్యాడని పందికొన రెవెన్యూ అధికారి పత్తికొండ తాసిల్దార్ కు సమాచారం ఇవ్వడంతో రిఫరెన్సులో తెలపడంతో కాలువలో పడిన మైనర్ బాలుడిని గుర్తించేందుకు ఎం డి ఆర్ ఎఫ్ దళాన్ని రెస్క్యూ టీం ను పంపించాలని తాసిల్దార్ కోరారు. స్పందించిన అధికారులు బాలుడు పడిపోయిన ప్రాంతానికి వెళ్లి పోలీసులు అగ్నిమాపక శాఖ సిబ్బంది వెతికిన గుర్తించబడలేదు. బాలుడుని గుర్తించేందుకు సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ల కోసం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని నియమించాలని తాసిల్దార్ కోరారు.

గల్లంతైన విద్యార్థి డోన్ పట్టణానికి చెందిన ఈడిగ దామోదర్ గౌడ్, తల్లి రాజేశ్వరి సంతానమైన తులసి గౌడ్ ఆరవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. ఈ విద్యార్థి గత వారం క్రితం పందికొన గ్రామంలో ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమానికి తులసి గౌడ్ వాళ్ళ పిన్ని ఇంటికి వచ్చాడని తెలిపారు. శుక్రవారం ఉదయం బహిర్భూమికి వచ్చి కాలువలో కాళ్లు చేతులు కడుక్కోవడానికి వెళ్లాడని ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడినట్లు ఆనవాళ్లు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటివరకు ఆచూకీ తెలియలేదు.

# 'క్యూ' న్యూస్ ఆఫీసుకు 'క్యూ' కడుతున్న బిసి నేతలు, కార్యకర్తలు

**–బీసీ రాజ్యాధికారం ఎంతో దూరం లేదు కదలిరండి**

**–బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు**

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జనగణన నివేదిక అనంతరం బిసి లలో చైతన్యం వెలువిరుస్తుంది. ఇటీవల తీన్మార్ మల్లన్న వరంగల్ లో నిర్వహించిన బహిరంగ సభ , తదనంతరం జరిపిన సమావేశాలు శతపలితాలు ఇస్తున్నా యి. దీ నితో తీన్మార్ మల్లన్న కు చెందిన క్యూ 'క్యూ' న్యూస్ ఆఫీసు బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు సంతోష వ్యక్తం చేస్తున్న కడుతున్నారు. రోజురోజుకు అన్ని పార్టీల బీసీ నాయకులు బీసీ రాజ్యాధికారం కోసం ఐక్యమవుతున్నారు ప్రతిరోజు క్యూనెస్ ఆఫీస్ కి బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు తెలంగాణలో ప్రతి జిల్లా నుండి ప్రతి నియోజకవర్గంలో నుండి మారుమూల గ్రామాల నుండి తండోపతండాలుగా కదిలి వస్తున్నారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ 'క్యూ' న్యూస్ ఆఫీసు బీసీ నాయకులు,కార్యకర్తలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చూస్తుంటే అతి తొందరలోనే బీసీ రాజ్యాధికారం వస్తుందన్న ధీమా వ్యక్తం చేసారు. ఈ క్రమం లో అన్ని కుల సంఘాలు ఊరూరా ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఇంకా ఆలోచించకండి మనకు రాజ్యాధి కారం వచ్చేవరకు విశ్రమించవద్దని పిలుపు నిచ్చారు. ఇప్పటివరకు ఓట్లు మనవి సీట్లు ఓసీలవి చాకీరు మనది సంపద ఓసీలది బీసీ నాయకులను కార్యకర్త లను ఓసీ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తూ విభజించి పాలిస్తారు తస్మా జాగ్రత్త మన బీసీలకు దమ్మున్న నాయ కుడు తీన్మార్ మల్లన్న నాయ కత్వాన్ని బలపరుస్తూ బీసీలమంతా ముందుకు వెళ్దాం రేపు జరగబోయే ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఎలక్షన్లు మన బీసీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటుదాయం గత 75 సంవత్సరాల నుండి 28 మంది ముఖ్యమంత్రి ఒక్క బీసీ లేకపోవడం శోచనీయం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలిచి బీసీ ముఖ్యమంత్రి అన్న తీన్మార్ మల్లన్న చేసుకుందామని బీసీ ఉద్యమ నేత బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపునిచ్చారు.

# ఏపీలో కలకలం రేపుతున్న జీబీఎస్ ..భయాందోళనలో జనం

**-అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ**
**-గుంటూరు జీజీహెచ్‌లో చికిత్సకు ఏర్పాట్లు**
**-వైరస్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు**
**-ఆందోళన అవసరం లేదన్న వైద్య నిపుణులు**
**-వైద్యారోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తక్షణ స్పందన**
**-జీజీహెచ్‌లో రోగులకు పరామర్శ**
**-మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం**

అమరావతి, ఫిబ్రవరి 14:గుంటూరు జిల్లాలో గిలియన్ బార్ సింద్రోమ్ (జీబీఎస్) కలకలం రేపుతోంది. జిల్లావ్యాప్తంగా ఏడుగురికి వ్యాధి సోకినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మరో ఐదుగురు బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోనసీమ జిల్లా, ప్రకాశం, నరసరావుపేట జిల్లాలకు చెందిన కొంతమంది అదే లక్షణాలతో గుంటూరు ఆసుపత్రికి వచ్చారు. వీరికి కూడా డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల మహారాష్ట్రలోని పూణే పరిసర ప్రాంతాల్లో ఈ వైరస్ భయకంపితులను చేసింది. ఇది కొత్త జబ్బేమీ కాకపోయినా, అరుదైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. గతంలో వేల మందిలో ఒకరిద్దరికి సోకే ఈ వ్యాధి ఇప్పుడు కొద్ది రోజుల్లోనే ఉన్నట్టుండి పెద్ద ఎత్తున విజృంభించడం ఆందోళన కలిగిస్తోంది. ఒక వారంలోనే దేశవ్యాప్తంగా వందమందికి పైగా ఈ వ్యాధి బారిన పడగా, కొందరికి వెంటిలేటర్ సాయంతో అత్యవసర చికిత్స చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది.

## చిన్న పిల్లలకు అటాక్...

మామూలుగా పెద్ద వయసు వారికే పరిమితమయ్యే ఈ వైరస్ ప్రస్తుతం పిల్లలు, శిశువుల మీద దాడి చేస్తుండటం, రోజురోజుకీ కేసులు సంఖ్య పెరుగుతుండడం, ఇతర ప్రాంతాలకు విస్తరిస్తుండడం, మరింత కలవరానికి కారణమవుతోంది. ఇప్పటికే ఏపీ వైద్యఆరోగ్య శాఖ దృష్టి సారించింది. అయితే.. ఇది నేరుగా ఒకరి నుంచి మరొకరికి సోకేది కాకపోయినప్పటికీ, కలుషిత నీరు, ఆహారం ద్వారా వ్యాపిస్తున్న నేపథ్యంలో అంతా జాగ్రత్తగా ఉండడం అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జీజీహెచ్?లో ప్రస్తుతం నాగవేణి, రమీజాన్ బాధితులు చికిత్స పొందుతున్నారు.

## ఎవరూ భయపడొద్దు..

జీబీన్ వైరన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలపై వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు స్పందించారు. గుంటూరు జీజీ హెచ్ లో చికిత్స పొందుతున్న బాధితుల వివరాలను సూపరిండెడెంట్ రమణ ఎస్‌ఎస్వీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. జీజీహెచ్ లో నాలుగు రోజుల్లో ఏడు కేసులు నమోదయ్యాయని వారిలో ఇద్దరు డిశ్చార్జ్ అయి వెళ్లిపోయారన్నారు. ఈ వైరస్పై ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. కాళ్లు చేతులు సచ్చుపడినట్లు అనిపిస్తే వెంటనే ఆసుపత్రికి రావాలని సూచించారు. దీనికి సంబంధించి వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బోధన ఆసుపత్రుల్లో తగిన మందులు ఉండేలా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

## ఆందోళన వద్దు.. కరోనా లక్షణాలే..

గతంలో వైరస్ జబ్బుల బారిన పడిన వారికి ఈ సింద్రోమ్ వచ్చే అవకాశాలు ఎక్కువ అని జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి తెలిపారు. కరోనా భారిన పడిన వారిలో ఇప్పుడు ఈ వైరస్ కనిపిస్తోందన్నారు. జీజీహెచ్ న్యూరాలజీ విభాగంలో బాధితులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఇలాంటి కేసులు తరచుగా వస్తుంటాయన్నారు. ఇప్పుడు వేరే జిల్లాల నుంచి కేసులు రావడంతో సంఖ్య పెరిగినట్లు కనిపిస్తోందన్నారు. జీజీహెచ్ లో చేరిన ఎనిమిదేండ్ల పాప ఈ సింద్రోం నుంచి కోలుకొని డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించారు. జీజీహెచ్ లో చేరిన వారిలో కోనసీమ, పల్నాడు జిల్లా వాసులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన వారికి సాధారణంగా పాదాలు, కాళ్లలో జలదరింపు, బలహీనతతో మొదలై చేతులు చాతి, మెడ, ముఖం వంటి భాగాలకు విస్తరిస్తుందని తెలిపారు. అందుకే దీన్ని అపెండింగ్ పెరాలసిస్ అని కూడా అంటారని వివరించారు. సమస్య ముదురుతున్న కొద్ది కండరాల బలహీనత, పక్షవాతం గాను మారుతుందని చెప్పారు. చాలా వరకు కదలికలకు తోడ్పడే చలన నాడుల మీద ప్రభావం చూపినా, కొందరిలో గుండె శ్వాస వేగం వంటి పనులను నియంత్రించే స్వయంచాలిత నాడీ వ్యవస్థను దెబ్బతీయొచ్చని యశస్వి వివరించారు. ప్రభావితమైన అవయవాలను బట్టి వేరువేరు లక్షణాలు కనిపిస్తుంటాయని ఆయన వెల్లడించారు.

## వ్యాధి లక్షణాలివే..

వేళ్లు,, మణికట్టు లేదా మడమల వద్ద సూదులు పొడుస్తున్నట్లు అనిపించడం. కాళ్ల నొప్పులు, ఇంకా కాళ్లలో మొదలైన బలహీనత పైకి వ్యాపించడం. సరిగ్గా నడవలేకపోవడం, మెట్లు ఎక్కలేకపోవడం, నడుస్తున్నప్పుడు తూలడం, మాట్లాడడం, నవలడం, మింగడంలో ఇబ్బందులు. నోరు వంకర పోవడం, ఒకటి రెండుగా దృశ్యాలు కనిపించడం, కళ్లను కదిలించ లేకపోవడం, శ్వాస తీసుకుపోవడానికి తోడ్పడే కండరాల బలహీనంగా మారడం. ఈ దశలో వెంటిలేటర్ అమర్చి చికిత్స చేయాల్సి ఉంటుంది. గుండె వేగం అస్తవ్యస్తం, రక్తపోటులో హెచ్చుతగ్గులు, ఇలాంటివి గలవారికి ఫేస్ మేకర్ అమర్చాలి. అరుదుగా కొందరికి విపరీతమైన చెమటలు పట్టొచ్చు గులియన్ భారీలో ఇదో ప్రత్యేక లక్షణం . ఆయా లక్షణాలను బట్టి వైరస్ ను అంచనా వేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. కాళు చేతుల్లో బలహీనత కనిపించినప్పుడు కొద్ది వారాల ముందు విరేచనాలు, కడుపునొప్పి వంటి వాటిని బారిన పడ్డారని చూడడం ముఖ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ సమస్యను అనుమానిస్తే కొన్ని పరీక్షలతో నిర్ధారిస్తారని వివరించారు.

# సింఫనీ ఆఫ్ ఇండియా చాలెంజ్ 2025: వేవ్స్ ఆధ్వర్యంలోని సంగీత ప్రతిభ, ఆవిష్కరణల వేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమిట్ (వేవ్స్) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రధాన సంగీత కార్యక్రమం సింఫనీ ఆఫ్ ఇండియా ఛాలెంజ్ కోసం దేశంలోని అత్యుత్తమ సంగీత కళాకారులు వారి అద్భుత ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక సిద్ధమైంది. ఈ సవాలు కోసం పేరు నమోదు చేసుకున్న 212మంది సంగీత కళాకారుల నుంచి అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా గ్రాండ్ గాలా రౌండ్‌లో పోటీపడే 80మంది అత్యుత్తమ శాస్త్రీయ, జానపద కళాకారులను ఎంపిక చేశారు.

సోలో ప్రదర్శనతో ప్రారంభించి, ఆపై వారిని నలుగురు సభ్యులు గల బృందాలుగా, ఆపై ఎనిమిది మంది సభ్యులు గల బృందాలుగా, అలాగే చివరగా అనలైన సంగీతాన్ని సృష్టించడం, పాత జానపదాలకు పునఃసృష్టి చేయడం ద్వారా సంపూర్ణ సంగీత ప్రతిభా పాటవాల సింఫనీని సృష్టించగల 10మంది సంగీత కళాకారుల బృందాలుగా విలీనం చేస్తారు. ఈ కళాకారుల బృందాల నుంచి తొలి మూడు స్థానాల్లో నిలిచిన బృందాలను మెగా సింఫనీగా ఏర్పాటు చేసి, ప్రతిష్ఠాత్మక వేవ్స్ వేదికపై ప్రదర్శన ఇచ్చే అద్భుత అవకాశం కల్పిస్తారు. ఈ సిరీస్‌లో విజేతలైన మూడు జట్లు కేవలం పోటీపడటమే కాకుండా, ఔత్సాహికులైన ప్రేక్షకుల ముందు వారి కొత్త శైలులు, జానర్స్, అలాగే సంగీత ప్రతిభను ప్రదర్శించే గొప్ప అవకాశాన్ని సొంతం చేసుకుంటారు.

వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమిట్ (వేవ్స్) కోసం భారత సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించిన 'క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ ? సీజన్ 1' లో భాగమైన 25 సవాళ్లలో సింఫనీ ఆఫ్ ఇండియా ఛాలెంజ్ ఒకటి.

సింఫనీ ఆఫ్ ఇండియా ఛాలెంజ్ దీనిలో పాల్గొనే వారికి విభిన్న, విస్తృత ప్రేక్షకుల ఎదుట తమ సంగీత ప్రతిభను ప్రదర్శించే అమూల్యమైన అవకాశాన్ని కల్పించడం ద్వారా, వారు ఈ రంగంలో వారి కెరీర్ సమర్థంగా ప్రారంభించడానికి అలాగే సంగీత, వినోద రంగంలో ప్రత్యేక గుర్తింపును సాధించడానికి వీలు కలుగుతుంది.

కళాకారులు వివిధ జానర్‌లలో ప్రదర్శించే వైవిధ్యమైన సంగీత ప్రదర్శనల ద్వారా సంగీతాభిమానులకు అద్భుతమైన అనుభవానికి హామీ ఇస్తూ, ఈ కార్యక్రమం వివిధ రకాల సంగీతాన్ని ఇష్టపడే ప్రేక్షకుల కోసం చక్కటి సంగీత విందును అందిస్తుంది.

సమాజం, ఆవిష్కరణ, అలాగే అభివృద్ధి భావనను పెంపొందిస్తూ ఈ సింఫనీ ఆఫ్ ఇండియా కార్యక్రమం సృజనాత్మకత, సంగీతాల సరిహద్దులను విస్తరిస్తుంది. యువ ప్రతిభను ప్రోత్సహించడం అలాగే సంగీతాభిమానులకు తాజా సంగీతపు అనుభవాలను అందించడానికి వేవ్స్ ఒక చక్కటి వేదిక అవుతుంది.

మహావీర్ జైన్ ఫిల్మ్స్‌తో కలిసి దూరదర్శన్ ఈ ఛాలెంజ్‌ను రూపొందిస్తుండగా, షో దర్శకత్వంలో అనుభవజ్ఞులైన శ్రుతి అనిందిత వర్మ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుత ప్రతిభావంతులైన గౌరవ్ దుబే వ్యాఖ్యాతగా వ్యవహరించనున్న ఈ ఛాలెంజ్ కోసం పద్మశ్రీ సోమ ఘోష్, గాయని శ్రుతి పాఠక్ అలాగే జానపద గాయని స్వరూప్ ఖాన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతులు గడించిన భారతీయ విద్వాంసులు పెర్కుషనిస్ట్ తౌఫిక్ ఖురేషి, వేణుగాన విద్వాంసులు పద్మశ్రీ రోను మజుందార్, వయోలిన్ విద్వాంసులు సునీతా భుయాన్ ఈ ఛాలెంజ్ కోసం మార్గదర్శనం చేస్తుండగా, పెర్కుషినిస్ట్ పండిట్ దినేష్, శ్రీ తన్మోయ్ బోస్, లెస్లీ లూయిస్ అలాగే వేణుగాన విద్వాంసులు రాకేష్ చౌరాసియా ఈ సిరీస్ కోసం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.

సింఫనీ ఆఫ్ ఇండియా ఛాలెంజ్ త్వరలో దూరదర్శన్‌లో ప్రసారం కానుంది. మరింత సమాచారం కోసం అలాగే ఈ కార్యక్రమం గురించిన అప్‌డేట్స్ కోసం నమోదు చేసుకోవడానికి, వేవ్స్ అధికారిక వెబ్‌సైట్ www.wavesindia.org ను సందర్శించండి.

వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమిట్ (వేవ్స్) ప్రారంభ ఎడిషన్ మే 1 నుంచి 4వ తేదీ వరకు ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రసార, డిజిటల్ మీడియా, ప్రకటనలు, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, ఇ-స్పోర్ట్స్, సంగీత రంగాల్లో ప్రావీణ్యాన్ని పరిచయం చేయడానికి ఒక ప్రధాన ప్రపంచ స్థాయి వేదికగా వేవ్స్‌ను రూపొందించింది. మీడియా, వినోద రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా భారత్ ను నిలిపేందుకు వేవ్స్ 2025 సరికొత్త రూపుతో రానుంది.

# జీఓ నెం.81 ప్రకారం 61సం. వయస్సు పైబడిన విఆర్ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి..

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య**



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జీఓ నెం.81 ప్రకారం 61సం. వయస్సు పైబడిన విఆర్ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో నిరుద్యోగుల జెవిసి చైర్మన్ నీల వెంకటేష్, వీఆర్ఏ జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు తో కలిసి మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందని,ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్య మంత్రి రెవెన్యూ అధికారుల సమక్షం లో విఆరి జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్వోల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్. ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరధ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసిందన్నారు. మిగతా 3,797 మంది విఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. గత 15 నెలలుగా గతంలో 20,555 మంది చేసి రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలు చేస్తున్నారు. వయస్సు పైబడి అనారోగ్యంపాలైనా, తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్వోలుగా విదులు నిర్వహిస్తు న్నాము. 61 సం॥ల విఆర్ఏ వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత, అనుభవం అర్హతలున్నవారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు. ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. వారసత్వ విఆరిల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. పైగా వీరికి ఇవ్వడం వలన 3793 మంది నిరుద్యోగులకు ఉద్యగాలు ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆంజనేయులు, అనిల్, శ్రీనివాసులు, రాజు, చందు, స్వరూప, లక్ష్మణ్, గంగమల్లు, హరీష్ తదితరులు పాల్గొన్నారు

## సరైన పోషకాహారం తీసుకుంటే పరీక్షలు బాగా రాయగలుగుతారు: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:పరీక్షలు బాగా రాయడానికి సరైన పోషకాహారం, తగినంత నిద్ర దోహదపడతాయని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. రేపు ప్రసారమయ్యే పరీక్షా పే చర్చా నాలుగో ధారావాహికను అందరూ వీక్షించాలని కోరారు.

"సరైన పోషకాహారం తీసుకుంటే, మీరు పరీక్షలు బాగా రాయగలుగుతారు! పరీక్షలకు సన్నద్ధమవడంలో ఆహారం, నిద్ర ప్రాధాన్యంపై 'పరీక్షా పే చర్చ' నాలుగో ధారావాహిక వివరిస్తుంది. రేపు ఈ అంశంపై సోనాలి సబ్రేవాల్, రుజుతా దివేకర్, రేవంత్ హిమత్‌సింగ్కా తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

# ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే..కోరుకున్న భాగస్వామిని కోల్పోవాల్సి వస్తుంది - టాలీవుడ్ అగ్రతార సమంత

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోరుకున్న భాగస్వామిని కోల్పోవాల్సి వస్తుందని టాలీవుడ్ అగ్రతార సమంత పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్య సమస్యల కారణంగా సినిమాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆరోగ్యం నిర్లక్ష్యం చెయొద్దంటూ చెప్పింది. మీరు మానసికంగా , శారీరకంగా ఆరోగ్యంగా లేనప్పుడు మీ భాగస్వామికి నచ్చినట్లు కనిపించలేరని ఆసమయంలో మనం భాగస్వామిని కోల్పోవాల్సి వస్తుందని సమంత అన్నారు.ప్రస్తుతం సమంత రక్త్ బ్రహ్మాండ్, మా ఇంటి బంగారం సినిమాలలో నటిస్తున్నారు. రక్త్ బ్రహ్మాండ్ వెబ్ సిరీస్ ను రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్నారు.మా ఇంటి బంగారం సమంత తన సొంత బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# బీఎస్పీ ఏపీ అధ్యక్షుడిగా బందెల గౌతమ్‌కుమార్

అమరావతి, ఫిబ్రవరి 14:బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నమయ్యజిల్లా మదనపల్లెకు చెందిన బందెల గౌతమ్‌కుమార్‌ను బీఎస్పీ అధిష్ఠానం నియమించింది. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన బందెల గౌతమ్‌కుమార్, ప్రజాసంఘాల నాయకుడు నుంచి అంచెలంచెలుగా జాతీయపార్టీ అయిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. బెహన్ మాయావతి ప్రధాన మంత్రి కావాలి అన్న లక్ష్యమే గౌతమ్ ను రాష్ట్ర అధ్యక్షులు గా చేసింది. బందెల గౌతమ్‌కుమార్ బీఎస్సీ, ఎంబీఏ చదివారు. 17 ఏళ్ల వయస్సులో విద్యార్థిసంఘ నాయకుడిగా పోరాట ప్రస్థానాన్ని ప్రారంభించారు. తర్వాత భారతీయ అంబేద్కర్ సేన(బాస్) వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం. శివప్రసాద్, అనుచరుడిగా పనిచేస్తూ, ఆ సంస్థలో ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2014లో అంబేద్కర్ యువసేనను స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రజా, ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. 2017 సెప్టెంబర్ 17న మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్, బెహన్.మాయావతి భావజాలంతో పనిచేస్తున్న.. బహుజన్‌సమాజ్‌పార్టీ పార్టీ సిద్ధాం తాలకు, ఆశయాలకు ఆకర్షితుడై కార్యకర్తగా చేరారు. 2019 జూన్‌లో బీఎస్పీ రాష్ట్ర కోశాధికారిగా, సెప్టెం బర్ 17 తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

# మారింది సీఎం పార్టీ మాత్రమే..రేవంత్ సర్కార్ పై కిషన్ రెడ్డి విసుర్లు

**-ఈ రెండు పార్టీలు దొందు దొందే**
**-కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా..**
**-కేసీఆర్, రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్**
**-420 హామీలను అమలు చేయని రేవంత్‌రెడ్డి**
**-పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత**
**-అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్**
**-ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి విమర్శలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 14:తెలంగాణలో మారింది కేవలం సీఎం, పార్టీ మాత్రమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.. అటు బీఆర్ఎస్ పార్టీ, ఇటు కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు.. ఇద్దరు దొందు దొందే అన్నారు.. సంగారెడ్డిలో శుక్రవారం జరిగిన



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. కేంద్రం ఏం చేసిందంటూ అందరూ మాట్లాడుతున్నారని, కేసీఆర్, రేవంత్ ఇద్దరు కలిసి వస్తే ఈ పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అంటున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్.. కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా.. అని సవాల్ చేశారు.

## పది నెలల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం..

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోదీ వస్తే.. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. 'తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయింది. పదేళ్లలో బీఆర్ఎస్‌పై వ్యతిరేకత వస్తే.. కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగింది. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియో గానికి పాల్పడుతోంది. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుంది. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసింది. అసలు శాసనమండలి ఉందా.. లేదా.. అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించింది' అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# 119 మంది అక్రమ వలసదారులతో ఇండియా కు యుఎస్ విమానం

చండీగఢ్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: 119 మంది అక్రమ వలసదారులతో ఒక యుఎస్ విమానం శనివారం అమృత్‌సర్ విమానాశ్రయంలో దిగవచ్చు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం క్రితం నెల బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించిన తరువాత అక్కడి నుంచి తిరిగి పంపుతున్న రెండవ బృందం అది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, రెండవ విమానం శనివారం రాత్రి సుమారు 10 గంటలకు విమానాశ్రయంలో దిగవచ్చు. 119 మంది భారతీయ అక్రమ వలసదారుల్లో 67 మంది పంజాబ్‌కు, హర్యానాకు 33 మంది, గుజరాత్‌కు ఎనిమిది మంది, ఉత్తర ప్రదేశ్‌కు ముగ్గురు చెందిన వారు కాగా గోవా, మహారాష్ట్ర, రాజస్థాన్ నుంచి ఇద్దరు వంతున, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారని ఆ వర్గాలు తెలియజేశాయి.అక్రమ వలసదారులతో మరొక యుఎస్ విమానం ఆదివారం దిగవచ్చు. 104 మంది అక్రమ భారతీయ వలసదారులతో ఒక యుఎస్ మిలిటరీ విమానం క్రితం వారం అమృత్‌సర్ విమానాశ్రయంలో దిగిన కొన్ని రోజుల తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంటున్నది. పంజాబ్‌కు చెందిన తిరిగివచ్చిన అక్రమ వలసదారుల్లో చాలా మంది తమ కుటుంబాలకు మెరుగైన జీవితం అందించే లక్షంతో తాము యుఎస్‌కు వలస వెళ్లాలని అనుకున్నట్లు తెలియజేశారు. అయితే, తమను యుఎస్ సరిహద్దులో పట్టుకుని, సంకెళ్లు వేసి తిరిగి తీసుకురావడంతో తమ కలలు కల్లలయ్యాయని వారు వాపోయారు. డొనాల్డ్ ట్రంప్ యుఎస్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత యుఎస్ శాంతి భద్రతల సంస్థలు అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపసాగాయి.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అమెరికాలోకి ప్రవేశించడానికి వలసదారులు ఉపయోగించే అక్రమ, ముప్పు కలిగించే మార్గంలో లేదా ఇతర అక్రమ మార్గాల ద్వారా యుఎస్‌లోకి ప్రవేశించిన పంజాబ్, కొన్ని ఇతర రాష్ట్రాలకు చెందిన అనేక మందిని ఇప్పుడు తిప్పిపంపబోతున్నారు. కాగా, అమృత్‌సర్‌లో యుఎస్ విమానం దిగడాన్ని పంజాబ్‌లో పలువురు రాజకీయ నాయకులు ప్రశ్నించారు. 'బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పంజాబ్‌ను అపఖ్యాతి పాల్జేయాలని కోరుకుంటోంది. ఆ విమానం గుజరాత్‌లో లేదా హర్యానాలో లేదా ఢిల్లీలో దిగలేదు?' అని పంజాబ్ ఆర్థిక శాఖ మంత్రి హర్పాల్ సింగ్ చీమా గురువారం ఒక ప్రశ్నకు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. యుఎస్‌నుంచి పంజాబ్‌కు చెందిన భారతీయ పౌరులను తిప్పిపంపిన నేపథ్యంలో మనుషుల అక్రమ రవాణా అంశాన్ని దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని పంజాబ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది.

# యాసిడ్ దాడి .. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోండి: చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 14: అన్నమయ్య జిల్లాలో నేడు జరిగిన యాసిడ్ దాడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన యువకుడిని కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీని ఆదేశించారు.. బాధితురాలికి మెరుగైన వైద్య అందించేందుకు అవసరమైతే బెంగళూరుకి గానీ , విజయవాడకు గాని పంపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు: మంత్రి అనిత

యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్లో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదని పోలీసులను ఆదేశించారు.

లోకేష్ ఆవేదన ..

ఇది ఇలా ఉంటే మంత్రి లోకేశ్ సైతం ఘటనపై స్పందించారు. యవతిపై యాసిడ్ దాడి తనను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్! హిందీ, బాలీవుడ్, శాస్త్రీయ, జానపద పాటలు పాడే బృందాలకు ముంబయిలో జరిగే వేవ్స్‌లో పాల్గొనే సువర్ణావకాశం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:మీ వయసు 18 ఏళ్లు పైబడి ఉంటే.. మీ రక్తంలో సంగీతం ప్రవహిస్తుంటే.. అంతర్జాతీయ వేదికపై మెరిసిపోవాలన్న తపన మీకుంటే.. ప్రపంచంలోనే గొప్ప బ్యాండ్లతో పోటీపడి నిజమైన తారగా మెరవాలని ఆకాంక్షిస్తుంటే.. చరిత్రలో మీ పేరును లిఖించే సువర్ణావకాశాన్ని వేవ్స్ మీకు అందిస్తోంది.

భారత్‌లో జరిగిన బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ అద్భుత విజయం తర్వాత బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ ఇంటర్నేషనల్‌ను నిర్వహించాలని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, దూరదర్శన్, వేవ్స్ నిర్ణయించాయి. ముంబయిలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప సంగీత బ్యాండ్లను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నాయి.

వేవ్స్ ఛాలెంజ్‌లో పోటీపడనున్న అంతర్జాతీయ బ్యాండ్లు

అంతర్జాతీయ బ్యాండ్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. పరిశీలన అనంతరం మొదటి 13 స్థానాల్లో నిలిచిన అంతర్జాతీయ బ్యాండ్లను భారత్‌లోని ఐదు అగ్ర బ్యాండ్లతో నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తారు. ఈ ప్రపంచంలో హిందీ, బాలీవుడ్, శాస్త్రీయ, జానపద గీతాలు పాడగలిగి, సొంత బ్యాండ్ ఉన్నవారు ఎవరైనా ఈ పోటీలకు నమోదు చేసుకోవచ్చు. మొదటి 5 స్థానాల్లో నిలిచిన అంతర్జాతీయ బ్యాండ్లు భారత్ కు చెందిన ఐదు అగ్ర బ్యాండ్లతో కలసి ప్రతిష్ఠాత్మక వేవ్స్ వేదికపై పాల్గొనే అవకాశాన్ని పొందుతాయి.

విజయం కోసం పోటీపడనున్న మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన బ్యాండ్లు

దేశం నలుమూలలకు చెందిన ప్రతిభను బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ ప్రదర్శించింది. నమోదు చేసుకున్న వాటిలో 26 బ్యాండ్లు పోటీకి ఎంపికయ్యాయి. ఇవి తుది దశ పోటీలకు చేరుకునేందుకు ప్రతివారం న్యాయనిర్ణేతలు ఇచ్చిన బాలీవుడ్, ఒరిజినల్స్ (బ్యాండ్లు సొంతంగా రూపొందించిన పాటలు), శాస్త్రీయం, జానపదం, సాహిత్యం అనే సవాళ్లను స్వీకరించి పోటీపడ్డాయి. ఫైనల్స్‌కు ఐదు బ్యాండ్లు చేరుకున్నాయి. వాటిలో ది వైరాగీస్ విజేతగా నిలిచింది. మొదటి రన్నరప్‌గా సూఫీ రాకర్స్, రెండో రన్నరప్‌గా సోల్స్ ఆఫ్ సూఫీ చీ గౌరాన్స్ నిలిచాయి. ఎంహెచ్43, శివోహం టాప్ 5లో చోటు దక్కించుకున్నాయి.

సృజనాత్మకతకు, సంగీతాభివృద్ధికి ఉత్సవం

ఈ కార్యక్రమం ప్రజలకు అందమైన అనుభూతిగా మిగిలిపోతుంది. వివిధ రకాల సంగీత ప్రదర్శనలను, విస్తృతమైన కళా ప్రక్రియలతో సాగే ఈ ప్రదర్శనలు- విభిన్న అభిరుచులున్న సంగీత ప్రియులకు ఉత్సవంగా మారనున్నాయి.

ఓవైపు సృజనాత్మకత, సంగీత సరిహద్దులను చెరిపేస్తూనే మరోవైపు సమాజ భావన, ఆవిష్కరణ, వృద్ధిని పెంపొందించడమే బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ ఇంటర్నేషనల్ లక్ష్యంగా పెట్టుకుంది. యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు తాజా సంగీత అనుభూతిని ఇచ్చే వేదికగా మారేందుకు వేవ్స్ సిద్ధంగా ఉంది.

ఈ కార్యక్రమానికి సరిగమ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ప్రఖ్యాత కార్యక్రమ దర్శకురాలు శ్రుతి ఆనందిత వర్మ దర్శకత్వం వహించారు. కేతన్ సింగ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ పోటీలకు రాజా హసన్, శ్రద్ధా పండిట్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొందిన టోనీ కక్కర్, శ్రుతి పథక్, రాధికా చోప్రా, అమితాబ్ వర్మ మార్గనిర్దేశకులుగా ఉన్నారు.

ఈ పోటీలకు రిజిస్టర్ చేసుకోవడానికి, ఈ కార్యక్రమానికి సంబంధించిన తాజా సమాచారానికి వేవ్స్ అధికారిక వెబ్సైట్ లిలిలి.లిజీలవబతినిటతిజీ.నీతీణ సందర్శించండి

పాల్గొనాల్సిన విధానం

ఈ పోటీల్లో పాల్గొనడానికి బ్యాండ్లు (గాయకుడితో సహా గరిష్టంగా ఐదుగురు సభ్యులుండాలి) తమ సంగీత ప్రతిభను తెలియజెప్పే ఆడియో-విజువల్ ప్రదర్శనను దూరదర్శన్ అధికారిక వెబ్సైట్ ద్వారా సమర్పించాలి. ఈ ప్రదర్శనలో ఇప్పటికే ఉన్న పాటలు, సంగీత కూర్పులు ఉండకూడదు. ఈ పాట పూర్తిగా బ్యాండు రూపొందించినదే అయి ఉండాలి.

.వీడియో సమర్పణ:

ఆధునిక, సంప్రదాయ, జానపద బాణీల మేళవింపుతో సొంతంగా రూపొందించిన సంగీతాన్ని ప్రదర్శిస్తూ తీసిన వీడియోను (గరిష్టంగా రెండు నిమిషాల వ్యవధి, 300ఎంబీ, ఎంపీ4 ఫార్మాట్) బ్యాండ్లు కచ్చితంగా సమర్పించాలి.

దూరదర్శన్ అధికారిక వెబ్సైట్లోని "వేవ్స్ ఇండియా" విభాగంలో 'బ్యాటిల్ ఆప్ బ్యాండ్స్' ఎంపిక చేసుకోవాలి. దిగువన పేర్కొన్న సూచనలు పాటిస్తూ నమోదు చేసుకోవాలి.

# అటవీ చెక్‌పోస్టుల మీదుగా అన్ని వాహనాలను అనుమతించాలి..



ఆదిలాబాద్, ఫిబ్రవరి 14: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల పులుల అభయారణ్యంలోని అటవీ చెక్‌పోస్టుల మీదుగా అన్ని వాహనాల రాకపోకలను అనుమతించాలని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం శాంతియుత నిరసన చేపట్టారు.

ఆ తర్వాత మంచిర్యాల సీసీఎఫ్, కవ్వాల టైగర్ రిజర్వ్ ఎఫ్డీపీటీఎస్. శాంతరాంకు, మంచిర్యాల్ డీఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్ కు వినతిపత్రం ఇచ్చారు.

స్థానిక ఆర్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో డబ్ల్యూ డబ్ల్యూ ఎన్ అధికార్ల సమావేశం జరుగుతుందని తెలుసుకున్న స్థానిక అఖిలపక్ష నేతలు ఎం. రాజశేఖర్, ఎస్. భూమాచారి, ఎం.డి రియాజోద్దీన్, సోహెల్ షా, మోహన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ముత్తె శ్రీనివాస్, శంకరయ్య, అజ్మత్ ఖాన్, కె. సందీప్, నందునాయక్, గణేశ్, వ్యాన్, లారీ అసోసియేషన్ నేతలు, తదితరులు సాయంత్రం అక్కడికి చేరుకొని ఫ్లెక్సీతో శాంతియుత నిరసన తెలిపారు.

ఆ తర్వాత భారీ, సాధారణ వాహనాల రాకపోకలకు లక్షెట్టిపేట, జన్నారం మీదుగా ఉట్నూర్, కడెంకు ఎలాంటి రుసుము లేకుండా 24 గంటలు అన్ని అటవీశాఖ చెక్పోస్టగుండా అనుమతించాలని, చెక్పోస్టుల్లో డ్రైవర్లను, యజమానులను వేధింపులకు గురి చేయకూడదని పేర్కొన్నారు.

వెంటనే మంచిర్యాల సి.ఎఫ్, ఎఫ్.డి.పి.టి చర్యలు తీసుకొని టైగర్ జోన్ పరిధిలోని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా శాంతారాం మాట్లాడుతూ, అన్నీ వాహనాల రాకపోకలకు రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు.

ఎన్నికల కోడ్ దృశ్య జాప్యం జరుగుతుందని, అనుమతి రాగానే తాను స్థానిక అటవీ అధికారులకు సర్క్యులర్ జారీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు అఖిలపక్ష నేతలకు నచ్చ చెప్పారు.

# కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి భేటీ..

చెన్నై, ఫిబ్రవరి 14: మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షుడు కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి గురువారం భేటీ అయ్యారు. డీఎంకే కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న ఎంఎన్ఎంకు ఒక రాజ్యసభ స్థానం ఇవ్వాలని డీఎంకే నిర్ణయించిన విషయం తెలిసిందే. దేవాదాయ శాఖామంత్రి వీకే శేఖర్‌బాబు మంగళవారం రాత్రి ఆళ్వార్‌పేటలోని ఎంఎన్ఎం కార్యాలయానికి వెళ్లి కమల్‌తో సమావేశమైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కమల్‌తో సమావేశమైనట్లు డిప్యూటీ సీఎం ఉదయనిధి తన ఎక్స్‌పేజీలో పోస్ట్ చేశారు.

తాను కమల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నానని, ఆయన తనను సాదరంగా ఆహ్వానించారని, సినిమా, రాజకీయ రంగాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా డీఎంకే కూటమి తరపున కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లడం ఖాయమైనట్లు స్పష్టమైంది. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం తరపున కమల్ డీఎంకేకు మద్దతు ప్రకటించడంతో పాటు పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. డీఎంకే కూటమికి మద్దతుగా నిలిచి విజయానికి కారణమైన కమల్‌ను పెద్దల సభకు పంపిస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి స్టాలిన్ ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుంది.

# సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షం

## – పాకిస్థాన్ విమర్శల వర్షం

ఇస్లామాబాద్ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );): సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్‌మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది.

ముంబై దాడుల కుట్రదారు తహపూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. " తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి " అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. " ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పచ్చించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. " అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. న భారత్‌కు ఎఫ్35 విమానాలు సహా పలు ఆయుధాలువిక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అన్నానగర్‌లో కుళ్లిన చికెన్ అమ్మకాలు..



హైదరాబాద్, ఫిబ్రవరి 14: బర్డ్ ఫ్లూ వణికిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం అప్రమత్తమైంది. అన్నానగర్‌లోని ఓ చికెన్ దుకాణంపై ఫిర్యాదు అందగా వెంటనే ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి కంటోన్మెంట్ అధికారులు దాడులు జరిపారు. దాదాపు రెండు క్వింటాళ్ల వరకు పాడైన చికెన్‌ను గుర్తించారు. దుకాణం నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.

కాగా గతంలో కూడా ఇదే దుకాణంపై ఫిర్యాదు రాగా, కంటోన్మెంట్ అధికారులుదాడి చేసి సీజ్ చేశారు.

అయితే నిర్వాహకులు చాలా తెలివిగా వ్యవహరించి, దానికి సమీపంలోనే మరో దుకాణం తెరిచి, చికెన్ విక్రయాలు జరుపుతుండడం గమనార్హం. లైసెన్స్ తీసుకోకుండా చికెన్ విక్రయాలు చేస్తున్నందుకు నోటీసు జారీ చేసి, దుకాణాన్ని కూడా సీజ్ చేస్తామని, నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు.

# పెళ్లి ఇంట్లో భారీ చోరీ..



హైదరాబాద్, ఫిబ్రవరి 14: ఎళ్లికి సహకరించాలని, పిలిచిన యజమాని ఇంటికే కన్నం వేశారు.. ఇంట్లో యజమాని లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని భారీగా నగలు, నగదు దోచుకెళ్లారు. ఈ కేసులో ముఠాకు చెందిన ముగ్గురు నేరస్థులను నగర పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకడు గత ఏడాది జరిగిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో నగర సీపీ సీవీ ఆనంద్(అఖ అఎ ఒనిజీనిట) వివరాలు వెల్లడించారు.

హిమాయత్‌నగర్‌లో వ్యాపారి రోహిత్ కేడియా కుటుంబం ఉంటోంది. ఆయన కుమార్తె వివాహం సందర్భంగా వీరి వద్ద గతంలో వంటవాడిగా పనిచేసి మానేసిన బిహార్‌కు చెందిన సుశీల్ ముఖియాను పిలిపించాడు. పెళ్లి సందర్భంగా పనులు ఎక్కువగా ఉండటంతో సుశీల్ తన సహాయం కోసం అంటూ వెస్ట్‌బెంగాల్‌కు చెందిన బసంతి ఆర్తీని, ఢిల్లీలో ఉంటున్న మోహల్లా ముఖియాను పనివాడిగా చేర్చుకున్నాడు. వీరు ముగ్గురూ చోరీకి పథకం వేశారు. కేడియా కుటుంబం పెళ్లి పనుల్లో భాగంగా దుబాయ్ వెళ్లడంతో.. ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి తర్వాత ముగ్గురు ఇంట్లో ఉన్న బంగారు, డైమండ్ నగలు, నగదు చోరీ చేసి పరారయ్యారు. ఈ విషయం గుర్తించిన కేడియా వద్ద పనిచేస్తున్న అభయ్ కేడియా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చోరీ కేసును సీరియస్‌గా తీసుకున్న సీపీ వెంటనే టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

వ్యాపారి రోహిత్ కేడియా ఇంట్లో 16 మంది వరకు పనివాళ్లు ఉన్నారు. సెక్యూరిటీతోపాటు నాలుగు కుక్కలు కూడా ఉన్నాయి. కొత్తవారు ఇంట్లోకి వచ్చే అవకాశం లేదు కాబట్టి ఇంట్లో పనిచేసేవారే చోరీకి పాల్పడ్డారని పోలీసులు అనుమానించారు. ముందస్తుగా కుక్కలను కట్టేసి ఉంటారని భావించారు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా ముగ్గురు పనివాళ్లు బ్యాగులు తీసుకొని వెళుతున్న దృశ్యాలను గుర్తించారు. అయితే, వారు తమవద్ద పనిచేస్తున్న పనివాళ్లని కేడియా చెప్పడంతో వారికోసం పోలీసులు వేట ప్రారంభించారు.

నిందితులు చోరీ సొత్తు తీసుకొని రైల్వే స్టేషన్‌కు వెళ్లి తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు మూడు పోలీస్ బృందాలు భోపాల్, నాగ్‌పూర్, పాట్నాకు చేరాయి. నిందితులు రైలులో ఉండటంతో జీఆర్పీ అధికారుల సాయంతో రైలు బోగీలను జల్లెడ పట్టారు. నాగపూర్ సమీపంలో ఓ బోగీలో ఉన్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.5 కోట్ల విలువైన 710 గ్రాముల డైమండ్ నగలు, 1.420 కిలోల బంగారు నగలు, 215 గ్రాములు వెండి, రూ.19.36లక్షల నగదుతోపాటు విదేశీ కరెన్సీ కూడా స్వాధీనం చేసుకున్నారు. సమన్వయంతో పనిచేసి నిందితులను పట్టుకున్న సిబ్బందికి సీపీ రివార్డులు అందించారు.

నిందితులు బిహార్ మధుబని జిల్లా బీరుల్ గ్రామానికి చెందిన వారు. నేపాల్ సరిహద్దులో ఉన్న ఈ గ్రామంలో వారంతా చోరీలు చేయడంలో సిద్ధహస్తులు. వీరు ధనవంతుల ఇళ్లలో పనివారిగా చేరి యజమాని నమ్మకం సంపాదిస్తారు. ఇంట్లో నగలు, డబ్బులు ఎక్కడ పెడతారో గుర్తిస్తారు. యజమానులు ఇంట్లో లేని సమయంలో పథకం ప్రకారం దోచేస్తారు. ఎవరైనా అడ్డుకుంటే వారిని చంపేందుకు కూడా వీరు వెనుకాడరు. గత ఏడాది దోమలగూడలో జరిగిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో ప్రస్తుతం పట్టుబడ్డ నిందితుడు మోహల్లా ముఖియా నిందితుడు. ఇతనిపై ఢిల్లీలో మరో రెండు చోరీ కేసుల్లో ఉన్నాయి. పోలీసులు టెక్నాలజీ వినియోగిస్తున్న సంగతి గుర్తించిన నేరగాళ్లు ఫోన్లు వాడకుండా ఉంటున్నారు. తప్పించుకొని తిరిగేందుకు నిందితుల్లో ఒకడు తన భార్యకు గత రెండేళ్లుగా ఫోన్‌కూడా చేయలేదు.

# సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం: సీఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 14: నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రాణాలు తీసిన అతివేగం..

హైదరాబాద్, ఫిబ్రవరి 14: అతివేగం వారి ప్రాణాలను తీసింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు మృతి చెందారు. మరో వ్యక్తి గాయపడ్డాడు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, జనగాం గ్రామానికి చెందిన ఏకమల్ల చరణ్(25), వనపర్తి జిల్లా, ఖిల్లాగన్‌పూర్ మండలం, పర్వతపురం గ్రామానికి చెందిన కె.పవన్(24) వనస్థలిపురం సామనగర్‌లోని సిరి మోటార్స్ కార్ మెకానిక్ షెడ్‌లో మెకానిక్‌లుగా పనిచేస్తున్నారు. చరణ్ హయత్‌నగర్‌లో నివసిస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి విధులు ముగించుకున్న తర్వాత ఇద్దరూ బైక్‌పై టీ తాగటానికి వెళ్తున్నారు. వేగంగా వెళ్తున్న వీరు భాగ్యలత దాటితన తర్వాత భారత్ బెంజ్ షోరూ వద్ద రోడ్డుపై ఆపివున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందారు. వనస్థలిపురం పోలీసులు మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల నడక దారిలో చిరుత కలకలం

తిరుపతి, ఫిబ్రవరి 14: అలిపిరి నడకమార్గంలో గురువారం రాత్రి చిరుత సంచారం కలకలం సృష్టించింది. ఏడవమైలు ముగ్గుబావికి వద్ద భక్తులకు చిరుత కనిపించింది. దీంతో భయంతో ఓ భక్తబృందం కేకలు వేస్తూ పరుగులు తీశారు. వెంటనే సమీపంలో భద్రతాసిబ్బంది సమాచారం ఇవ్వడంతో విజిలెన్స్, ఫారెస్ట్ అధికారులు అక్కడకి చేరుకున్నారు. క్షణాల వ్యవధిలో చిరుత అడవిలోకి వెళ్లిపోయినట్టు నిర్ధారించుకున్న అటవీ అధికారులు కాలినడక భక్తులను అప్రమత్తం చేసి పంపారు.

# నోటా వోట్ల శాతంలో క్రమేపీ క్షీణత

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇవిఎంలలో 'పైవారు ఎవరూ కాదు' ఆప్షన్ 2013లో ప్రవేశపెట్టినప్పటి నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల్లో అత్యల్ప శాతం నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) డేటా వెల్లడించింది. నోటా ఆప్షన్‌ను మొదటిసారి 2014 లోకసభ ఎన్నికల్లో అమలులోకి తీసుకువచ్చారు. నిరుటి లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన డేటా ఉన్న పుస్తకం ఎన్నికల కమిషన్ 'అట్లాస్ 2024' ప్రకారం, గడచిన మూడు లోక్‌సభ ఎన్నికల్లో నోటా వోట్లలో క్రమంగా క్షీణత ఉన్నది. 2014లో 1.08 శాతంగా ఉన్న నోటా వోట్లు 2024 ఎన్నికల్లో 0.99 శాతానికి తగ్గాయి. వోట్ల శాతం స్వల్పంగా కనిపించినప్పటికీ, నోటా వోట్ల మొత్తం సంఖ్య, ముఖ్యంగా తక్కువ గెలుపు తేడాలు ఉన్న సీట్ల విషయంలో ఇప్పటికీ గణనీయంగానే ఉన్నది. కొన్ని నియోజకవర్గాల్లో నోటా వోట్లు ఫలితాలను ప్రభావితం చేసి ఉండేవే. రాష్ట్రాల వ్యాప్తంగా నోటా వోట్ల పంపకం గణనీయమైన అంతరాన్ని ప్రదర్శిస్తోంది. ప్రాంతీయ రాజకీయ చిత్రాన్ని, వోటర్ల ప్రాధాన్యాలను, రాజకీయ పాత్ర స్థాయిలను అది ప్రతిబింబిస్తోంది. బీహార్ అత్యధిక నోటా వోట్ల వాటా (పర్సంటేజ్) 2.07 శాతాన్ని నమోదు చేయగా, దాద్రా నగర్ హవేలి, దామన్ దయ్యూ 2.06 శాతం, గుజరాత్ 1.58 శాతంతోఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. అందుకు భిన్నంగా నాగాలాండ్ కేవలం 0.21 శాతంతో నోటా వోట్ల అత్యల్ప వాటాను నమోదు చేసింది. రాష్ట్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పట్ల ప్రాధాన్యాన్ని లేదా బలమైన సమీకరణాన్ని అది సూచిస్తోంది.ం రాష్ట్రాల వ్యాప్తంగా అటువంటి భిన్న సరళులను రాజకీయ పోటీ, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యం, ఒక్కొక్క ప్రాంతంలో మొత్తంగా వోటర్ల ప్రాథమ్యం వంటి అంశాలు ప్రభావితం చేసి ఉండవచ్చు. ఆ అంతరం విభిన్న మార్గాలను ఎత్తిచూపుతోంది. ఎన్నికల ప్రక్రియతో వోటర్ల ప్రమేయం, ఒక అభ్యర్థిని ఎంచుకోవ డంలో క్రియాశీలకంగా పాల్గొనడం లేదా నిరసన లేక అసమ్మతి సూచనకు ఒక సాధనంగా నోటా వినియోగం ద్వారా వారి ప్రాధాన్యాల వ్యక్తీకరణను అది ప్రతిబింబిస్తోంది. 2013లో ప్రవేశపెట్టగా, ఇవిఎంలపై నోటా ఆప్షన్‌కు నల్ల క్రాస్‌తో ఒక బ్యాలట్ పత్రం రూపంలో సొంత చిహ్నం ఉంది. సుప్రీం కోర్టు 2013 సెప్టెంబంలో ఒక ఉత్తర్వు జారీ చేసిన అనంతరం వోటింగ్ ప్యానెల్‌పై చివరి ఆప్షన్‌గా ఇవిఎంలపై నోటా మీటను ఇసి చేర్చింది. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వుకు ముందు, ఏ అభ్యర్థికీ వోటు వేయకూడదనుకునే వారికి ఫార్మ్ 49ఒను పూర్తి చేసే ఆప్షన్ ఉండేది. అయితే, 1961 నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనావళిలోని 49ఒ నిబంధన కింద పోలింగ్ కేంద్రంలో ఆ ఫారమ్‌ను నింపడం వోటర్ గోప్యతకు భంగం కలిగినట్లు అయ్యేది. అయితే, వోటింగ్ సమయంలో నోటా ఆప్షన్‌ను మెజారిటీ వోటర్లు వినియోగించుకున్నట్లయితే, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఇసిని ఆదేశించడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది.

# గౌతమ్ అదానీపై అవినీతి ఆరోపణలను ప్రధాని మోడీ కప్పిపుచ్చుతున్నారు

## –ఇక్కడ మౌనం..అక్కడ 'వ్యక్తిగతం'– కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14(ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : వాణిజ్యవేత్త గౌతమ్ అదానీపై అవినీతి ఆరోపణలను ప్రధాని నరేంద్ర మోడీ 'కప్పిపుచ్చుతున్నారు' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఆరోపించారు. దేశంలో ప్రశ్నలు అడిగినప్పుడు ప్రధాని మౌనం పాటిస్తుంటారని, విదేశాల్లో అడిగితే దానిని వ్యక్తిగత వ్యవహారం అని అభివర్ణిస్తుంటారని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 'దేశంలో మీరు ప్రశ్నలు అడిగితే మౌనమే సమాధానం అవుతుంది, అదే విదేశాల్లో మీరు అడిగితే అది వ్యక్తిగత వ్యవహారం అవుతుంది. తుదకు అమెరికాలో కూడా అదానీజీ అవినీతిని మోడీజీ కప్పిపుచ్చారు' అని రాహుల్ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో ఆరోపించారు.

# తప్పు చేసి ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో తప్పు




అమరావతి, ఫిబ్రవరి 14: 'వైసీపీ నాయకులపై కక్ష సాధించాలనుకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే వంశీ, కొడాలి నాని వంటివారు జైలుకు వెళ్లేవారు. కక్షసాధింపు అనేది టీడీపీ డిక్షనరీలో లేదు' అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ అరెస్టుపై పలువురు టీడీపీ నేతలు స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో, సచివాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... 'తప్పు చేసి ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో తప్పు చేసి వంశీ అడ్డంగా దొరికిపోయాడు. జగన్ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలైంది. రాష్ట్రవ్యాప్తంగా నాతోసహా అనేక మంది టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు' అని అన్నారు.

దాడికి ప్రతిదాడి, వేధింపులపై ప్రతీకారం తీర్చుకునే అవసరం కూటమి ప్రభుత్వానికి, టీడీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, అలాగని కక్ష తీర్చుకోవడం తమ విధానం కాదు' అని అన్నారు. వంశీ లాంటి మృగాలు ఉండాల్సింది జైలులోనేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. వంశీతోపాటు త్వరలో మరో మూడు మృగాలు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ పురుగల్లా తయారయ్యారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ అరెస్టుతో వంశీ అక్రమాలు మరిన్ని వెలుగులోకి వస్తాయి. ఆయనపై త్వరలో మరిన్ని కేసులు పెట్టడం ఖాయమని యార్లగడ్డ అన్నారు. వంశీ పాపాల పుట్ట బద్దలైందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పెద్ద సైకో డైరెక్షన్‌లో పనిచేస్తున్న చిన్న సైకో చివరకు కటకటాలపాలయ్యాడన్నారు. అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీదేనని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, వారిపైనే కేసులు పెట్టించిన ఘనుడు వంశీ అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం మాట్లాడుతూ... 'నా ఇంటిపైనా వంశీ, ఆయన అనుచరులు దాడి చేశారు. తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో కేసుకూడా పెట్టాను. ఆ ఫిర్యాదుపైనా పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

# సాయిమనోజ్ఞ రాష్ట్రానికే గర్వకారణం



అమరావతి, ఫిబ్రవరి 14: జేఈఈ మెయిన్ ఆలిండియా టాపర్‌గా జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుత్తికొండ సాయి మనోజ్ఞ రాష్ట్రానికే గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గురువారం అమరావతి క్యాంప్ కార్యాలయంలో సాయి మనోజ్ఞను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభావంతులని, వారి సామర్థ్యాలను వెలికితీసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి నిలిపి దానికి అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ప్రతి విద్యార్థీ తన పూర్తి సామర్థ్యాన్ని వినియోగించి గొప్ప విజయాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. సాయి మనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించిన ఏకైక తెలుగు విద్యార్థినిగా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ సాయి మనోజ్ఞను అభినందిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కఠోర శ్రమ ఒక్కటే మార్గమని సూచించారు. ఎటువంటి అవసరమైనా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లి పాత్ర ఎంతో కీలకమని సాయి మనోజ్ఞ తల్లి పద్మజను లోకేశ్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సాయిమనోజ్ఞ తండ్రి కిశోర్ చౌదరితో కరిక్యులం ప్రక్షాళనపై లోకేశ్ చర్చించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు పాల్గొన్నారు.


అందరికీ ఆహ్వానం

JCI Tirupati

జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్, తిరుపతి
వారి ఆధ్వర్యంలో
ఆర్.సి.కృష్ణస్వామి రాజు రచన



మీది తెనాలి – మాది తెనాలి
(కొసమెరుపు కామెడీ కథలు)
కథా సంపుటి పుస్తక ఆవిష్కరణ సభ

పుస్తక ఆవిష్కర్త
ఆచార్య జంపాల వెంకట రమణ
ఉపకులపతి, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి

విశిష్ట అతిథి
శ్రీ పి.రాము
ఎడిటర్, హాస్యానందం మాసపత్రిక, మంగళగిరి

ఆత్మీయ అతిథి
ఆచార్య మూలె విజయలక్ష్మి
భాషావేత్త, తిరుపతి.

సమీక్షకులు
డా॥ చింతకుంట శివారెడ్డి
సహాయ పరిశోధకులు
సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, కడప

తేది : 16-02-2025 ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు
వేదిక : ఛాంబర్ ఆఫ్ కామర్స్, హథీరాంజీ కాలనీ, తిరుపతి.
సెల్ : 93936 62821

అధ్యక్షులు జె.సి.ఆర్.శేషసాయి | కార్యదర్శి జె.సి.వి.దిలీప్ కుమార్ | కోశాధికారి జె.సి.ఎన్.దిలీప్‌కుమార్ రెడ్డి

